క్లుప్తంగా

తిరుచ్చిపై సుందరరాజస్వామి



తిరుచ్చిపై విహరిస్తున్న సుందరరాజ స్వామి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీప ద్మావతీ అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వెలసిన సుందర రాజ స్వామివారు మంగళ వారం సాయంత్రం తిరుచ్చిపై భక్తులకు అభ యమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రమైన ఉత్తరాభాద్ర సందర్భంగా ఉదయం స్వామివా రిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యా లను నిర్వహించారు. స్వర్ణాభరణాలతో స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత సుందరరాజ స్వామి నాలుగు మాడ వీధులలో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఆలయ ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెం ట్ శేషగిరి, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వీఐ రామ్మోహ న్, సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

వేశాలమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి



ఆలయంలో జడ్జి కోటేశ్వరరావు

తిరుపతి లీగల్: తిరుపతి పల్లివీధిలోని వేశా లమ్మ అమ్మవారిని గంగజాతర సందర్భంగా తిరుపతి 2వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి, ప్రొటోకాల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు మంగ ళవారం దర్శించుకున్నారని ఆలయ చైర్మన్, న్యాయవాది కొత్తపల్లి విజయ్‌కుమార్ తెలి పారు. న్యాయమూర్తికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువతో సన్మానించి అమ్మ వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్వాహకుడు సునీల్ చక్రవర్తి, బోర్డుమెంబర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వన్ స్టేషన్.. వన్ ప్రొడక్ట్



తిరుపతి రైల్వే స్టేషన్‌లో కళాకారులు నిర్వహిస్తున్న దుకాణాలు

తిరుపతి అర్బన్: తిరుపతి రైల్వేస్టేషన్‌లో 2022లో 30 రోజుల పాటు వన్‌స్టేషన్..వన్ ప్రొడక్ట్ పేరుతో వివిధ కళాకారులు తయారు చేసిన వస్తువులను విక్రయించుకోవడానికి దుకా ణాలకు అనుమతులు ఇచ్చారు. అయితే అప్పటిలో కేవలం 30 రోజులు మాత్రమే అనుమతి ఇచ్చారు. అద్భుతమైన స్పందన లభించడంతో, పైలట్ ప్రాజెక్ట్ కింద అన్ని రైల్వే స్టేషన్లకు విస్తరిస్తున్నారు. తిరుపతి రైల్వే స్టేష న్‌లో యథావిధిగా కొనసాగిస్తున్నారు. దీంతో కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డెంగీపై అప్రమత్తత అవసరం



కమ్మపల్లిలో ర్యాలీ

రామచంద్రాపురం: ప్రజలకు డెంగీపై అప్రమ త్తత అవసరమని కమ్మపల్లి వైద్యాధికారి డా.హే మలత అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవం పురస్కరించుకుని కమ్మపల్లిలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతిఒ క్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

భాకరాపేట: డెంగీ వ్యాధిపై అప్రమత్తంగా ఉం డాలని భాకరాపేట ప్రభుత్వ వైద్యాధికారిణి శశి కళ పేర్కొన్నారు. మంగళవారం భాకరాపేటలో ప్రపంచ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకుని ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్లు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చెరువు కట్టను తవ్విన అక్రమార్కులు

- చెరువులో మట్టిని అక్రమంగా తరలించిన వైనం

పాకాల: మండలంలోని గానుగపెంట పంచాయతీ చిన్నపాపయ్యగారిపల్లికు సంబంధించిన సర్వే నం బర్ 357లో ఉన్న కిచ్చినాయన చెరువు కట్టను అక్ర మంగా తవ్విన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై మంగళవారం స్థాని కులు మాట్లాడుతూ స్థానిక గ్రామానికి చెందిన కొంత మంది అక్రమార్కులు 10 రోజులు క్రితం చెరువులోని మట్టిని అక్రమంగా తరలించేందుకు చెరువు కట్ట అడ్డుగా ఉందని ఈ ఘటనకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్ట తెగితే కట్ట కింద ఉన్న సాగు భూమి 60 ఎకరాలు, అలాగే 3 గ్రామాలు నీటి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. చర్యలు తీసుకోకుంటే కట్టను పూర్తిగా ధ్వంసం చేసే అవకాశం ఉందని, అధికా రులు ఇప్పటికైనా చర్యలు తీసుకుని కట్టను ధ్వం సం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థాని కులు కోరుతున్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, అమ్మవారి పూజలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష



అమ్మవారి దర్శనం కోసం ఆలయం వద్ద కిక్కిరిసిన భక్తులు



జన జాతర

- భక్తులతో కిక్కిరిసిన గంగమ్మ ఆలయం
- వేషాలతో హోరెత్తిన భక్తజనం

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గం గమ్మ జాతర సంబరాలు అంగరంగ వైభవం గా సాగాయి. వారం రోజుల తిరుపతి గంగ జాతర చివరోజైన మంగళవారం అమ్మవారి దర్శనంతో గంగమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసింది. మంగళవారం వేకువజాము నుంచే భక్తుల తాకిడి మొదలైంది. అమ్మవారి పొంగళ్ల నైవేద్య సమర్పణ నేపథ్యంలో మహి ళలతో మార్కెట్‌లో సందడి నెలకొంది. గం గమ్మతల్లికి పొంగళ్ల సమర్పణతో ఆలయం రద్దీతో నిండుకుంది. విశేష స్థాయిలో భక్తులు గంగమ్మను దర్శించుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో హోరెత్తింది. కొందరు భక్తులు తడిబట్టలతో వేపాకు చీరలతో ఆల యానికి చేరుకుని ఆలయం చుట్టూ పొర్లుదం డాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల వేషాల సందడితో తిరుపతి నగర పురవీధులు పులకించాయి. ప్రత్యేకంగా యువత ఆడవేషాలతో వీధు లలో కేరింతలతో హోరెత్తించి అమ్మవారిని దర్శించి పరవశిస్తూ ఆకర్షించారు. భక్తులు వేషాలతో డప్పుల దరువులు మధ్య చిం దులు వేస్తూ సందడి చేశారు. భక్తుల భక్తిపా రవశ్యంతో పులకిస్తున్న జాతర సంబరాల నేపథ్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాక రరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ డి.హరిత సైతం ఆలయం వద్ద ఊరలు ఊదుతూ సందడి చేస్తూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ భక్తులను ఉత్తేజ భరితుల్ని చేయడం కనిపించింది. గం గమ్మ జాతర సంబరాల చివరి రోజైన మంగ ళవారం ఆలయం వద్ద పలువురు అంబళ్లు, అన్నదానాలు, ప్రసాదాలు వితరణ చేసి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. మంగళ వారం రాత్రి అమ్మవారు విశ్వరూప దర్శనం నేపథ్యంలో విశేష సంఖ్యలో భక్తులు తరలి రావడంతో గంగమ్మ ఆలయం పరిసర ప్రాం తాలు జనసంద్రమైంది.



అమ్మవారికి సారె తీసుకొస్తున్న చీర్ల కిరణ్



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష



అమ్మవారిని దర్శించుకుంటున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ



ఆలయం వద్ద సప్పరాలు ధరించి వస్తున్న భక్తులు



ఆలయం వద్ద వివిధ వేషధారణలో భక్తులు



అంబలి పంపిణీ చేస్తున్న వీజే హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతికుమార్



మహిళల వేషధారణలో వెళుతున్న భక్తులు

సత్యమ్మకు ఎమ్మెల్యే పట్టువస్త్రాల సమర్పణ



ప్రత్యేక అలంకరణలో సత్యమ్మ

పాకాల: స్థానిక సత్యమ్మ ఆలయానికి చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తుడా చైర్మన్ డాక్టర్ చెవి రెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మి, కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పట్టువస్త్రాలు సమ ర్పించారు. మంగళవారం ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే కుటుంబసభ్యులను ఘనంగా స్వాగతించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమ ర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.జయదేవ్‌నా యుడు దర్శన ఏర్పాట్లను చేశారు. అనంతరం ఊరే గింపునకు ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి అంబలిని స్వీకరించారు.



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబసభ్యులు

సారె సమర్పించడం ఆనందంగా ఉంది

తిరుమల: తిరుమల శ్రీవారి పాదాల చెంత వెలసి ఉన్న శ్రీవారి చెల్లెలు గంగమ్మకు సారె సమర్పిం చడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర మంత్రి అం బటి రాంబాబు తెలిపారు. మంగళవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి లడ్డు ప్రసాదాలను అందించారు. ఆయనతో పాటు తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా దర్శించుకు న్నారు. ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర పండుగగా గంగమ్మ జాతరను ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి హృ దయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. టీటీడీలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన భూమన కరుణాకరరెడ్డి రాష్ట్ర పండుగగా గంగజా తర కోసం ఎంతో కృషిచేయడం అభినందనీయం అన్నారు. కొండపై రాజకీయం మాట్లాడడం సరికా దన్నారు.



ఆలయం వెలుపల మంత్రి అంబటి, ఎంపీ గురుమూర్తి

పూర్ణాహుతిలో కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి

తిరుమల : తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో మంగళవారం రాత్రి జరిగిన సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం పూర్ణాహుతి కార్యక్రమంలో కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కంచి పీఠాధిపతి అను గ్రహ భాషణం చేస్తూ హనుమంతుని జన్మస్థల మైన అంజనాద్రిలో ఐదు రోజులపాటు హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ ఉత్సవాలు నిర్వహి స్తున్న టీటీడీ ఈఓ ఎవీ.ధర్మారెడ్డిని అభినందిం చారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పారాయణ కార్యక్రమం విరామం లేకుండా రాత్రి 8.45 గంటలకు ముగిసింది. సుందర కాండలోని మొత్తం 2,872 శ్లోకాలను 67 మం ది వేద పండితులు పఠించారు. టీటీడీ ఈఓ ఏవీ. ధర్మారెడ్డి, ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపల్ కెఎస్ఎస్.అవధాని, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. విభీ షణ శర్మ పాల్గొన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి

భక్తులకు అంబలి పంపిణీ

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరను పురస్కరించుకుని ఎయిర్ బైపాస్‌రో డ్డులోని చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజి ఆధ్వర్యం లో మంగళవారం భక్తులకు అంబలి పంపిణీ చేశారు. వేసవి దృష్ట్యా రెండు నెలలుగా చలివేం ద్రాలు ఏర్పాటు చేసి పాదచారులకు మంచినీటి దాహాన్ని తీర్చుతున్న చిల్లీస్ రెస్టారెంట్ వారు గం గమ్మ జాతర నేపథ్యంలో ఉదయం నుంచి సాయం త్రం వరకు అమ్మవారి భక్తులకు అంబలి పంపిణీ చేశారు. రాజారెడ్డి, మురళి, రాజా, రెస్టారెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



భక్తులకు అంబలి పంపిణీ చేస్తున్న అంజి, సిబ్బంది

ఉర్దూ భాషలో పిల్లలకు చదువులందిద్దాం

- ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ పిలుపు

తిరుపతి కల్చరల్: ఉర్దూ భాషను ద్వితీయ భాషగా ముస్లిం పిల్లలందరికీ చదువులు అందించి తద్వారా భాషాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ ఖాజీ, అంజుమన్ తరక్కి ఉర్దూ సంస్థ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ పిలుపునిచ్చారు. సరోజినీదేవి రోడ్డులోని ఏఎస్‌టీస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ద్వి తీయ భాషగా ఉర్దూ చదువుపై ముస్లింలకు మంగ ళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీల సంక్షేమానికి విశేష కృషిచేస్తున్నారన్నారు. ప్రతి ముస్లిం విద్యార్థి ఉర్దూ భాషను ద్వితీయ భాషగా చదువుతూ ఉర్దూ భాషలో ప్రావీణ్యం పొందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉర్దూ భాషను అధికార భాషగా ప్రకటించారని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లింలందరూ అండగా నిల వాలన్నారు. ఇంటర్‌మీడియట్‌లో ప్రతి ముస్లిం విద్యార్థి ద్వితీయ భాషగా ఉర్దూ చదివే అవకాశం కల్పించడం సంతోషకరమని తెలిపారు. ఏఎస్‌టీస్ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థు లకు అంజుమన్ తరక్కి ఉర్దూ సంస్థ ద్వారా ఉచితం గా ఉర్దూ మెటీరియల్స్ అందించనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో షేక్ ఫరీద్ సాహెబ్, ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ షేక్ నిసార్ అహ్మద్,అంజద్ అలీ బేగ్, మహబూబ్ సాహెబ్, షేక్ హరూన్,వీ ఎండీ. మౌలానా అబ్రహీం, ఎస్ఎం.సాహెబ్, అమీ న్, సయ్యద్ టిపూ ఖాదరీ, ఎస్.మహ్మద్, ఏఎస్‌టీస్ కళాశాల కరస్పాండెంట్ ఎ.నరేంద్ర పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ

జాతరకు పోటెత్తిన భక్తులు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు చెరువు కట్టపై వెలసిన తిరుపతి గంగమ్మకు ప్రత్యేక అలం కరణతో వైభవోపేతంగా పూజలు నిర్వహిం చారు. మంగళవారం వేకువజామున అమ్మ వారికి పసుపుతో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పిం చారు. పెద్ద ఎత్తున భక్తులు వివిధ వేషధార లతో వచ్చి అమ్మవారికి పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



విశేష అలంకరణలో తిరుపతి గంగమ్మ

కోలాహలంగా పొంగళ్లు

రామచంద్రాపురం: రాయలచెరువు గ్రామంలో మంగళవారం చాంతాల గంగ మ్మకు మహిళలు పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



రాయలచెరువులో..